# ప్రజాజ్యోతి
## కామారెడ్డి

బుధవారం | 22 | మే | 2024 పేజీలు: 6



నిజాన్ని నిర్భయంగా వార్త రాయగల సత్తా ఉన్నవారికి ప్రజాజ్యోతి ఆయా మండలాల రిపోర్టర్లకు అవకాశం కల్పిస్తుంది. కనీస విద్యార్హతతో పాటు, సమకాలిన రాజకీయాలపై అవగాహన కలిగి ఉండాలి.

కావలసిన మండల రిపోర్టర్లు ప్రాంతాలవారీగా..

బిక్కనూరు. బాన్సువాడ రూరల్, నసురుల్లాబాద్, పెద్దకొడప్గల్, డోంగ్లి, బీబీపేట్, బీర్కూర్, లింగంపేట

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

9666556646 జిల్లా ప్రజాజ్యోతి




### మిగిలిన 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నాలుగు రోజుల్లో

# కొనుగోలు చేయాలి


### ఉమ్మడి జిల్లాల ప్రత్యేక అధికారి డా. ఎ. శరత్

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 21:** జిల్లాలో మిగిలిన 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నాలుగు రోజుల్లో పూర్తిగా కొనుగోలు చేయవలసినదిగా కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి, రాష్ట్ర గిరిజనాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. మంగళవారం కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, జిల్లా పౌరసరఫరాలు, సహకార శాఖ , మార్కెటింగ్, రవాణ, వ్యవసాయ, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లతో ధాన్యం కొనుగోళ్ల వేగవంతపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 2.65 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేశారని, ఇందుకు సహకరించిన మిల్లర్లను ప్రశంసిస్తూ ఇంకా మిగిలిన 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు సహకరించాలని రైస్ మిల్లర్లను కోరారు. వాతావరణం పొడిగా ఉన్నందున రాబోయే నాలుగు రోజులలో పూర్తిగా ధాన్యం కొనుగోలు చేయటకు ప్రతి కేంద్రానికి ప్రత్యేకాధికారులను నియమించి తహసీల్దార్, వ్యవసాయాధికారులు బాద్యులను చేస్తూ మానిటరింగ్ చేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం రోజు వారి లక్ష్యం నిర్దేశించుకొని కేంద్రాల నిర్వాహకులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, మిల్లర్లతో సమన్వయము చేసుకుంటూ కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా సహకార, ఐకెపి అధికారులు రోజు కేంద్రాలను సందర్శించి ధాన్యం తూకం వేసిన నాలుగు గంటల్లో లోడింగ్ చేసి లారీల ద్వారా మిల్లులలకు తరలించి అక్కడ మరో 5 గంటల్లో అన్ లోడింగ్ అయ్యే విధంగా పర్యవేక్షించాలన్నారు. సకాలంలో లారీలు

..మిగతా 2లో

# రాజీవ్ గాంధీ 33వ జయంతి

### మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్



**కామారెడ్డి జిల్లా టౌన్ ప్రజా జ్యోతి మే 21:** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, లోని, దివంగత మాజీ భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33,వ వర్ధంతి, సందర్భంగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు, పండ్ల రాజు, మున్సిపల్ చైర్ పర్సన్, గడ్డం ఇందు ప్రియ మాట్లాడుతూ భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు, పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకులు దేశ సౌభ్రాదృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులు, నవ భారత నిర్మాత, భారతరత్న దివంగత మాజీ భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి సందర్భంగా వారికి, పూలమాలవేసి, వారికి మా ఘన నివాళులు, తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలోని కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

### రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో రక్తదాన శిబిరం

### జిల్లా ఎస్పీ సింధు శర్మ

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి క్రైమ్ మే 21:** సమాజంలో పలు విషయాలకు భయపడుతూ కుటుంబం, పిల్లల పట్ల పలు జాగ్రత్తలు తీసుకుంటున్న, రోడ్డు ప్రమాదాల పట్ల భయపడడం లేదని, తద్వారా ప్రమాదాలకు గురై నిండు ప్రాణాలు కోల్పోతున్నారని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. మనపై కుటుంబం ఆధారపడి ఉందని గమనించి బయటికి వెళ్ళేటప్పుడుతప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లేకుంటే కుటుంబ రోడ్డున పడతారని హితవు చెప్పారు. మంగళవారం సదాశివనగర్ మండలం మర్కల్ లో సిపిఆర్, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన, శిక్షణ కార్యక్రమాలతో పాటు రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. పలువురు పొలిసు అధికారులు, సిబ్బంది రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని సదాశివనగర్ మండలం జాతీయ రహదారిలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, గత సంవత్సరం జిల్లాలో 550 ప్రమాదాలు జరిగాయని అయినా ప్రజలు బయపడడంలేదని, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుచున్నాయని గుర్తించి రహదారుల ప్రక్కన గల డాబాలు, హొటళ్లు, పాన్ షాప్ లు, రిపేర్ షాపులు, ఇతర దుకాణాలు, ప్రజలకు అవగాహన నిమిత్తం ఈ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. తాగి వాహనాలు నడపడం, హెల్మెట్, సేతు బెల్టు పెట్టుకోకపోవడం, అతివేగం, ఓవర్ టేక్ చేయడం, సామర్థ్యానికి మించి ఎక్కించుకోవడం, రాంగ్ సైడ్ వెళ్లడం, సిగ్నల్స్ జంప్ చేయడం తదితర కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలు తమ కళ్లెదుట ప్రమాదం జరిగిన వెంటనే మానవతా

..మిగతా 2లో






# రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

మొదటి పేజీ తరువాయి...

దృక్పధంతో వెంటనే స్పందించి బాధితులకు సహాయ చర్యలు చేపట్టి, వైద్య సహాయం అందించగలిగితే ఒకరి ప్రాణం కాపాడమన్న ఆత్మ సంతృపి కలుగుతుందని, ఆ కుటుంబం కూడా జీవితాతంతం గుర్తు పెట్టుకొని ఆశీస్సులు అందిస్తారని అన్నారు.

అదేవిధంగా దైనందిన జీవన శైలిలో, ఆహారపు అలవాట్లలో మార్పు ద్వారా చిన్న వయస్సులోనే గుండె పోటుకు గురవుచున్నారని , ప్రతి ఒక్కరు సిపిఆర్ పై కనీస అవగాహన కలిగి ఉండడం వల్ల , చుట్టుప్రక్కల గుండె పోటుకు గురైన వారికి వైద్య సహాయం అందేలోపు మనమే సిపిఆర్ చేసి బ్రతికించవచ్చని అన్నారు. సిపిఆర్ లో గుండె పై ఒత్తిడి చేయడం, శ్వాస ఇవ్వడం ద్వారా రక్త ప్రసరణ జరిగి 2,3 రేట్లు బ్రతికే అవకాశముందని అన్నారు. కాగా ప్రమాద సమయంలో, డెలివరీ సమయంలో రక్తం కావలసి ఉంటుందని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు బాధ్యతగా రక్తదానం చేయవలసినదిగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఒకరికి ప్రాణాధానం చేయాలంటే మరొకరు రక్తం దాన చేయవలసి ఉంటుందని, ఇప్పుడిప్పుడే ప్రజలలో అవగాహన వస్తున్నదని, స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వస్తున్నారని, రక్తదానం చేయడంలో మన జిల్లా ముందున్నదని అన్నారు. అంతకుముందు జాతీయ రహదారుల అధికారులు, పోలీసులు ట్రాఫిక్ రూల్స్ పై, వైద్యాధికారులు సిపిఆర్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, ఫిజికల్ గా వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎఎస్పీ కాజల్, యెల్లారెడ్డి డీఎస్పీ, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ రాజన్న, సిఐలు, ఎస్సై లు, పోలీసులు, వివిధ దాబాలు, హెూటల్, పాన్ షాప్ యజమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# గత తొమ్మిది నెలల నుండి పనిచేయని విద్యుత్ ట్రాన్స్ పార్మర్ బుడ్డి

**జుక్కల్ ఆర్సీ ప్రజా జ్యోతి మే 21:** జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలం రాంపూర్ గ్రామం లోని పది నెలలుగా పని చేయని ట్రాన్స్ఫార్మర్ బుడ్డి పట్టించుకోని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు రాంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న ట్రాన్స్ఫారం బుడ్డి గత తొమ్మిది నెలల నుండి పనిచేయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు సమస్యను దృష్టికి తీసుకెళ్లగా లైన్మెన్ వచ్చి చూసి రిపేరు చేయిస్తానని చెప్పి వెళ్లాడు తప్ప ఇప్పటివరకు మరమ్మత్తులు చేయకుండా అలాగే ట్రాన్స్ఫార్మర్ మీ జీవంగా ఉండి పోవడంతో ట్రాన్స్ఫార్మర్ కింద ఉన్న కరెంటు విద్యుత్తు కనెక్షన్లకు మరియు తాగునీటి నల్లాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇకనైనా కరెంట్ అధికారులు స్పందించి వెంటనే ట్రాన్సఫర్ బుడ్డిని రిపేరు చేయాలని లేదంటే ఆ బుడ్డి స్థానంలో కొత్తబుడ్డిని ఏర్పాటు చేసి కరెంట్ పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుచున్నారు.



## మిగిలిన 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నాలుగు రోజుల్లో

# కొనుగోలు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

అందుబాటులో లేకపోతె రోడ్డు పై వెళ్లే లారీలను , ట్రాక్టర్లను అపి లోడింగ్ చేసి పంపాలని సూచించారు. నాలుగు రోజుల్లో కొనుగోలు పూర్తి చేయకపోతే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోళ్ల విషయంలో అధికారులు, రైస్ మిల్లుల యజమానులు సమన్వయంతో పనిచేసి వంద శాతం కొనుగోలు పూర్తి చేయాలని చెప్పారు. అంతకుముందు బిక్నూర్ మండలం అంతంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, రైతులతో ముఖాముఖీ అయ్యారు. ధాన్యం సేకరణ వేగవంతం చేయవలసిన దిగా కేంద్రం నిర్వాహకులకు సూచించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ రాజంపేట, బీబీపేట్, సదాశివనగర్, బిక్నూర్ మండలాలలో ధాన్యం కుప్పలున్నాయని, ప్రతి రోజు 9 వేల మెట్రిక్ టన్నుల మేర వచ్చే నాలుగు రోజులలో ధాన్యం పూర్తిగా కొనుగోలు చేసేలా తహసీల్దార్లు, వ్యవసాయాధికారులు పర్యవేక్షిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, ఇంచార్జి జిల్లా మేనేజర్ నిత్యానందం, డిసిఓ రమ్య, జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, జిల్లా రవణాధికారి శ్రీనివాస్ రెడ్డి, సహకార శాఖ అధికారులు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

## జిల్లా ఎస్పీ సింధు శర్మ

**సదాశివనగర్, మే 21 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి,ప్రమాదాలను రోడ్డు నివారించాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. మంగళవారం సదాశివనగర్ మండలంలోని మర్కల్ గ్రామం వద్ద సిపిఆర్, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన, శిక్షణ కార్యక్రమాలతో పాటు రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ

రోడ్డు ప్రమాదాల పట్ల భయం ఉండటం లేదని,తద్వారా ప్రమాదాలకు గురై నిండు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. మనపై కుటుంబం ఆధారపడి ఉందని గమనించి బయటికి వెళ్ళేటప్పుడు తప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లేకుంటే కుటుంబం రోడ్డున పడుతుందని తెలిపారు. జిల్లాలోని సదాశివనగర్ మండలం జాతీయ రహదారిలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని,గత సంవత్సరం జిల్లాలో 550 ప్రమాదాలు జరిగాయని అయినా ప్రజలు బయపడడంలేదని,ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుచున్నాయని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి రహదారుల ప్రక్కన గల డాబాలు, హెూటళ్లు, పాన్ షాప్ లు,రిపేర్ షాపులు, ఇతర దుకాణాలు, ప్రజలకు అవగాహన నిమిత్తం ఈ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. తాగి వాహనాలు నడపడం, హెల్మెట్, సేతు బెల్టు పెట్టుకోకపోవడం,అతివేగం, ఓవర్ టేక్ చేయడం, సామర్థ్యానికి మించి ఎక్కించుకోవడం, రాంగ్ సైడ్ వెళ్లడం, సిగ్నల్స్ జంప్ చేయడం తదితర కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలు తమ కళ్లెదుట ప్రమాదం జరిగిన వెంటనే మానవతా దృక్పధంతో వెంటనే స్పందించి బాధితులకు సహాయ చర్యలు చేపట్టి, వైద్య సహాయం అందించగలిగితే ఒకరి ప్రాణం కాపాడమన్న ఆత్మ సంతృపి కలుగుతుందని,ఆ కుటుంబం కూడా జీవితాతంతం గుర్తు పెట్టుకొని ఆశీస్సులు అందిస్తారని అన్నారు.

అదేవిధంగా దైనందిన జీవన శైలిలో, ఆహారపు అలవాట్లలో మార్పు ద్వారా చిన్న వయస్సులోనే గుండె పోటుకు గురవుచున్నారని , ప్రతి ఒక్కరు సిపిఆర్ పై కనీస అవగాహన కలిగి ఉండడం వల్ల,చుట్టుప్రక్కల గుండె పోటుకు గురైన వారికి వైద్య సహాయం అందేలోపు మనమే సిపిఆర్ చేసి బ్రతికించవచ్చని అన్నారు.సిపిఆర్ లో గుండె పై ఒత్తిడి చేయడం, శ్వాస ఇవ్వడం ద్వారా రక్త ప్రసరణ జరిగి 2,3 రేట్లు బ్రతికే అవకాశముందని అన్నారు. కాగా ప్రమాద సమయంలో, డెలివరీ సమయంలో రక్తం కావలసి ఉంటుందని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు బాధ్యతగా రక్తదానం చేయవలసినదిగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఒకరికి ప్రాణాధానం చేయాలంటే మరొకరు రక్తం దాన చేయవలసి ఉంటుందని,ఇప్పుడిప్పుడే ప్రజలలో అవగాహన వస్తున్నదని, స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వస్తున్నారని, రక్తదానం చేయడంలో మన జిల్లా ముందున్నదని అన్నారు. అంతకుముందు జాతీయ రహదారుల అధికారులు, పోలీసులు ట్రాఫిక్ రూల్స్ పై, వైద్యాధికారులు సిపిఆర్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, ఫిజికల్ గా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ కాజల్, యెల్లారెడ్డి డీఎస్పీ, శ్రీనివాసులు,రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ రాజన్న, సిఐ సంతోష్ కుమార్, ఎస్సై ఎన్ రాజు ,వైద్యాధికారులు డా. ఆస్మా అఫ్సిన్,డా.తేజస్విని,ఏఎస్ఐ లు గంగాసాగర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.





# అంతర్రాష్ట్ర సిగరెట్ దొంగల అరెస్ట్

**-ఎనిమిది లక్షల నగదు, కారు, మూడు సెల్ ఫోన్లు, గడ్డపార, ఒక స్క్రూడ్రైవర్ స్వాధీనం**





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి క్రైమ్ మే 21:** అంతర్రాష్ట్ర సిగరెట్ దొంగలను కామారెడ్డి పోలీసులు మంగళవారం సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సరైన సమాచారంతో కామారెడ్డి ఏరియాలో గల సిరిసిల్ల బ్రిడ్జి వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా దొంగలను పట్టుకున్నట్లు కామారెడ్డి ఎస్పి సింధు శర్మ తెలిపారు. మంగళవారం కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిగరెట్ గోదాం నుండి సిగరెట్ డబ్బాలను దొంగలించినట్లు గోదాం యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించి పది పదిహేను రోజులుగా కామారెడ్డి పోలీసులు బృందాలుగా ఏర్పడి చివరికి మంగళవారం రోజున నిందితులను దొంగలను పట్టుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లు అని తెలిపారు. ఏవన్ ముద్దాయి అయినా కుమవత్ ఘుందరాం ఇతడు రాజస్థాన్ కు చెందిన వ్యక్తి కాగా ప్రస్తుత నివాసం సంగారెడ్డి జిల్లా , పటాన్ చెరువులో కిరాణా వ్యాపారం చేసుకుంటాడని, ఎటు కుమార్ ఇతడు రాజస్థాన్ కు చెందిన వ్యక్తి ప్రస్తుతం హైదరాబాదులో డ్రైవర్గా విధులు నిర్వహిస్తున్నాడన్నారు. ఏ 3 కుమావత్ గన్షామ్ ఇతడు పరారీలో ఉన్నాడన్నారు. వీరి వద్ద నుండి నగదు ఎనిమిది లక్షలు, బ్యాంక్ అకౌంట్ లో 7,50,000, షిఫ్ట్ కార్, మూడు సెల్ఫోన్లో, ఒక గడ్డ పర, ఒక స్క్రూ డ్రైవర్ను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరు మొత్తంగా ఎనిమిది చోట్ల దొంగతనాలు చేశారని అందులో ఒకటి కర్ణాటక రాష్ట్రంలో చేయగా మిగిలిన ఏడు దొంగతనాలు తెలంగాణ రాష్ట్రంలో చేశారన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో ఎంతటి దొంగల నైనా పట్టుకోవడం సాధ్యమవుతుందని ఎవరైనా ఆపద సమయంలో కానీ అనుమానితులు కనిపించిన సమయంలో నేరం జరిగిన వెంటనే వందకు ఫోన్ చేయాలని లేదా సమాచారాన్ని దగ్గర పోలీస్ స్టేషన్కు అందించాలని అప్పుడే దొంగలను పట్టుకొనడానికి సులవుతుందని ఆమె అన్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి వీరిని పట్టుకున్న కామారెడ్డి సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి, సిసిఎస్ఐ లు ఉస్మాన్, మహేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు సాహిద్, కిషన్, సురేందర్, పోలీసులు గణపతి, రాజేందర్, శ్రవణ్, హెూంగార్డులు నరేష్, కరుణాకర్, రాజు, విశ్వనాథ్, నరేష్, విట్టలను ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 21:** ఈ నెల 24 నుండి జూన్ 3 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ స్లప్లిమెంటరీ పరీక్షలకు 10,511 మంది విద్యార్థులు హాజరుకానున్నారని ఇందుకోసం 29 ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం థియరీ విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు, రెండవ సంవత్సరం విద్యార్థులకు మధ్యాన్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5. 30 గంటల వరకు పరీక్షలు జరుగునని ఆయన తెలిపారు. ఈ నెల 24 న సెకండ్ లాంగ్వేజ్, 25 న ఇంగ్లిష్, 28 న మాథ్స్ పేపర్-ఏ /బోటనీ/పొలిటికల్ సైన్స్, 29న మాథ్స్ పేపర్ బి/జూలజి/హిస్టరీ, 30 న ఫిజిక్స్/ఎకనామిక్స్, 31 న కెమిస్ట్రీ/కామర్స్, జూన్ 1 న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బ్రిడ్జ్ కోర్స్ మాథ్స్ (బై.పి సి,) విద్యార్థులకు, 3 న మోడరన్ లాంగ్వేజ్, జియోగ్రఫీ పరీక్షలుంటాయని కలెక్టర్ తెలిపారు. కాగా ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 4 నుండి 8 వరకు ఉదయం 9 నుండి 12 గంటల వరకు, మాధ్యాన్నం 2 నుండి 5 గంటల వరకు రెండు సెషన్లలో జరుగుతాయని తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ ఉదయం 9 గంటలకు, ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష 11న ఉదయం 10 నుండి ఒంటి గంట వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష 12 న ఉదయం 10 నుండి ఒంటి గంట వరకు జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు ఒక్క నిముషం ఆలస్యమైనా పరీక్ష హాలుకు అనుమతి లేదని, ఎలక్ట్రానిక్స్ గాడ్జెస్ కూడా అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# దోమకొండలో ఘనంగా దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుక



**కామారెడ్డి జిల్లా దోమకొండ , 21 మే ( ప్రజా జ్యోతి):** దోమకొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం దివంగత భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని ప్రజా ప్రతినిధులు , పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు . ఇందులో భాగంగా పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు చంద్రయ్యగారి అనంతరెడ్డి లు మాట్లాడుతూ: మన దేశ సాంకేతిక రంగ అభివృద్ధి కి , పరిపాలన లో సంస్కరణలు తెచ్చిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. దేశ సౌభ్రాతిత్వం కాపాడడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయుడు అని తెలిపారు . ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కును కల్పించి యువతను దేశ నిర్మాణంలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. దేశం కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు . రాజీవ్ గాంధీ స్ఫూర్తిని తీసుకొని ఆయన చూపిన మార్గంలో యువత నడిచి నవభారత నిర్మాణంలో తోడ్పడాలన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, మండల యువజన అధ్యక్షులు ఆశ బోయిన శ్రీనివాస్, ఎంపీటీసీ నిమ్మశంకర్ , మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, సి డి సి మాజీ చైర్మన్ ఐరేని నరసయ్య , సొసైటీ, రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు రావులపల్లి నర్సారెడ్డి , నాయకులు ఆండెం శంకర్ రెడ్డి, కిష్టారెడ్డి, అబ్రబోయిన రాజు , రాజేందర్, కదిరి గోపాల్ రెడ్డి , సిద్ధారెడ్డి , నారాయణరెడ్డి, కొండ రాములు, కలీం హసన్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# పెళ్లిరోజు సందర్భంగా రక్తదానం చేసిన ఆదర్శ దంపతులు

**జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివ కుమార్**

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 21:** పెళ్లి రోజు సందర్భంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన భిక్నూర్ మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన బొమ్మల స్వామి -స్వాతి దంపతులు.రక్తదానం చేసిన బొమ్మల స్వామి -స్వాతి దంపతులు మాట్లాడుతూ,తమ పెళ్లిరోజు నాడు రక్తదానం చేసి నాలుగు ప్రాణాలను కాపాడడం ఎంతో సంతోషంగా ఉందని మరియు యువత తమ పుట్టినరోజు మరియు పెళ్లిరోజు లలో రక్తదానంలో ఎల్లప్పుడూ ముందువరుసలో ఉండాలని మరియు రక్తదానం చేసే అవకాశం కల్పించిన కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాతలను జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్లిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కేబిఎస్ బ్లడ్ సెంటర్ టెక్నీషియాన్లు పేషేంట్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# కాలభైరవ ఆలయంలో వైశాఖ మాస ప్రత్యేక పూజలు

**101 రకాల స్వీట్లతో దర్శనమిస్తున్న స్వామివారు**



**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 21:** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో ని ఈసన్నపల్లి రామారెడ్డి గ్రామాలలో కొలువైన శ్రీ కాలభైరవ స్వామి వారి నీ దక్షిణ కాశీగా పిలవబడుతూ భక్తులకు కొలిచిన వారికి కొంగు బంగారం గా స్వామివారికి భక్తులు ఆలయంలో మంగళవారం ప్రత్యేక వైశాఖ మాస సింధూర పూజల ను కూరగాయలతో స్వామివారి అలంకరించారు.భక్తులు ఈ ఆలయానికి వివిధ రాష్ట్రాల నుండి కూడా వస్తూ ఉంటారు. ప్రత్యేకంగా ఈ మంగళవారం స్వామివారికి రకరకాల సీట్లతో సుమారు 101 రకాలతో స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. తదుపరి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో చైర్మన్ ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ సురేందర్, ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ సిబ్బంది నాగరాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**నాగిరెడ్డిపేట్ మే 21(ప్రజా జ్యోతి):** రాజీవ్‌గాంధీ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అని నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ అన్నారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, దివంగత రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల కోసం సేవలందించిన మహానీయుడు రాజీవ్ గాంధీ అని దేశ ప్రజల గుండెల్లో నిత్యం సంజీవుడేనని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,వర్కింగ్ ప్రసిడెంట్ వాసురెడ్డి, క్రమశిక్షణ కమిటీ మెంబెర్ రామచంద్ర



రెడ్డి,విఠల్ రెడ్డి ,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇమామ్, ఎల్లారెడ్డి నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్ ,మండల యూత్ అధ్యక్షుడు శ్రీరామ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్, సంజీవులు, బాషుమియా, గణేష్, నవీన్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లాపూర్ గ్రామానికి చెందిన తుకారం మద్యంమత్తులో ఉరివేసుకొని మృతి

**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే ప్రజా జ్యోతి 21:** జుక్కల్ నియోజకవర్గం పెద్ద కొడప్ గల్ మండలం లోని సోమవారం నాడు రాత్రి 8 గంటల సమయంలో మద్యం మత్తులో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన పెద్ద కొడప్ గల్ మండలం లో చోటు చేసుకుంది. మృతుడు గ్రెని. తుకారం (33) సంవత్సరాలు తండ్రి పేరు సాయిలు, తల్లి పేరు గంగవ్వ, తుకారాం యొక్క వృత్తి వంట మాస్టర్ హోటల్ పని చేస్తాడు. కులము మాల ఎస్సీ ప్రస్తుత నివాసం పెద్ద కొడప్ గల్, అతని యొక్క సొంత ఊరు కామారెడ్డి జిల్లా. పిట్లం మండలం అల్లాపూర్ గ్రామానికి చెందినవారు. కొన్ని రోజుల క్రితం పెద్ద కొడప్ గల్ లో ఇళ్లు నిర్మాణం చేసుకొని అక్కడే ఉంటున్నారు. ఇతనికి ఇద్దరు భార్యలు ఒక భార్య పేరు సోని కాటేపల్లి గ్రామం, మొదటి భార్య పేరు రజిత అల్లాపూర్ గ్రామం, వివరాలోకి వెళ్తే మొదటి భార్యకు ఒక బాబు, రెండో భార్యకు ఒక బాబు, ఒక పాప, ఇతనికి ఆర్థిక పరిస్థితులు బాగా లేక మద్యానికి బానిసై ఆర్థిక పరిస్థితులు బాగా లేక జీవితం పై విరక్తి చెంది సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కొనారెడ్డి తెలిపారు. తండ్రి సాయిలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినంట్లు ఎస్సై కొనారెడ్డి పేర్కొన్నారు.



# అపన్న హస్తం కోసం ఎదురుచూపులు

**ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు**

**వైద్య చికిత్సతో పోరాడుతున్న గౌర్ (లంబాడా)అమ్మాయి**

**లూపస్ ఎరిత్మాటోసిన్ అనే వ్యాధితో**


**దాతలు ఆదుకోవాలని**

**తల్లిదండ్రుల ఆవేదన**

**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 21:** కామారెడ్డి మండల కేంద్రంలోని రాజమ్మ తండా ముని మనవరాలు అమ్మాయి లావణ్య ఎరిత్మోటోసిన్ వింత వ్యాధితో బాధపడుతున్న తమ బిడ్డను ఆదుకోవాలని అపన్నాహస్తం కోసం ఎదురుచూపులు దయార్ధ హృదయాలను ఆదుకోవాలని కోరుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే..!

రాజమ్మ తండా కి చెందిన రాజమ్మ ముని మనవరాలు భూక్యా లావణ్య లూపస్ తో బాధపడుతున్నారు. ఇప్పుడు ఆ అమ్మాయి పదోవ తరగతి చదువుతుతుంది. ఆ అమ్మాయికి వచ్చిన వ్యాధితో ఇప్పటివరకు తల్లిదండ్రులు కూడా పెట్టుకున్నా అన్ని రకాల ఆస్తిపాస్తులను తాకట్టు పెట్టి, కొన్ని అమ్మి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఖర్చు చేశారు. అయినా వ్యాధి నయం కాకపోగా మెరుగైన వైద్యం కోసం డాక్టర్ సలహా మేరకు ఒక నిండు జీవితాన్ని బతికించడానికి ఆ కుటుంబం పడుతున్న తాపత్రయంలో భాగంగా అప్పన్న హస్తం కోసం ఎవరైనా దాతలు ఆదుకుంటారని కోరుతున్నారు.

ఇప్పటి వరకు 10 లక్షల రూపాయలు అయ్యాయి. ఇప్పటివరకు దాతల సహాయంతో పది లక్షల వరకు సమకూరాయి మిగతా ఇంకా చికిత్సకు కావలసిన 20 లక్షలు కావాలి. అంటున్న వైద్య సిబ్బంది.ఇప్పటి వరకు




ఆ కుటుంబం రూ.10 లక్షల అప్పు చేసి వైద్య ఖర్చులు చేశారు. బాధితుడు భూక్యా రాజమ్మ పెద్ద కొడుకు సీతారాం నాయక్ కొడుకు భన్సీ కి కొడుకు అనిల్ ,ఒక కూతురు లావణ్య ఉన్నారు.ప్రభుత్వం చొరవ తీసుకుని ఆ కుటుంబానికి ఆదుకోవాలని కోరుతున్నారు.

వివరాల్లోకి వెళితే వారిది నిరు పేదరిక నేపథ్యం. పొద్దంతా పని చేస్తేనే కుటుంబం గడుస్తుంది. అటువంటి నిరుపేద కుటుంబానికి పెద్ద కష్టం వచ్చింది.విచిత్రమైన లూపస్ వ్యాధి సోకడంతో ప్రమాద దుస్థితి దాపురించింది.

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం , రాజమ్మ తండాకు చెందిన భూక్యా భన్సి (40)కూలి పని చేస్తూ భార్యాపిల్లలను పోషించుకుంటున్నాడు.అతని భార్య(32), కూతురు లావణ్య(15), కొడుకు అనిల్ (17),తన కూతురుకి వింత వ్యాధి ల్యుపస్ తో పడపడుతున్నది. ప్రస్తుతం హైదరాబాద్ లో కిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు 10 లక్షల రూపాయలు ఖర్చు ఆయన కానీ నయం కాలేదు చికిత్సకు ఇంక 30 లక్షలు కావాలన్నారు.ఇంత వరకు అప్పు సప్పు చేసి భార్య పైనున్న బంగారాన్ని సైతం కుదవపెట్టి చికిత్స చెపించారు.తన బిడ్డ ప్రాణాన్ని కపాడలంటూ తల్లితండ్రులు ఆర్థిక సహాయం కొరకు ఎదురు చూపులు చూస్తున్నారు.

**సహాయం చేద్దాం**

**మానవ త్వాన్ని చాటుదాం..!**

మనకు తెలియకుండా వృధాగా ఎంతో ఖర్చు పెడుతుంటాం ఆ నిరుపేద కుటుంబానికి మీరు చేసే చిన్నపాటి సహాయం ఆ కుటుంబం నకు ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చిన వాళ్ళవుతారని వేయికళ్లతో ఎదురుచూపులు.భూక్యా బన్సి నాయక్ నిరుపేద కుటుంబానికి అండగా నిరువాలని ఒక నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దాతలు ఎవరైనా ముందుకు వచ్చి, తమ ఆర్థిక సహాయాలు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. సేవాలాల్ సోషల్ సర్వీస్ ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవిలాల్ నాయక్ ప్రభుత్వం చొరవ తీసుకొని ఆ నిరుపేద గిరిజన బిడ్డ ను కాపాడాలని కోరుతున్నారు. సహాయం చేయదలచిన వారు ఈ క్రింది

ఫోన్ పే/గూగుల్ పే నెంబర్లకు తమ ఆర్థిక సహాయాన్ని పంపగలరు మనవి చేస్తున్న బాధితులు, మీరు పంపవలసిన సహాయం

భూక్యా అనిల్ నాయక్ 9515192549 గల నంబర్ కు సహాయం చేసి మానవత్వాన్ని చాటాలని, ఒక నిరుపేద అమ్మాయికి నిండు జీవితాన్ని కల్పించే మనోధైర్యాన్ని మనమందరం అందించాలని వారు కోరుతున్నారు.

## దోమకొండ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ మరమ్మతు పనులు వేగవంతంగా చేయాలి

**క్వాలిటీ కంట్రోల్ ఎస్ ఇ మాధవరావు.**

**కామారెడ్డి జిల్లా దోమకొండ , 21 మే ( ప్రజా జ్యోతి ) :** దోమకొండ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని క్వాలిటీ ఎస్ ఈ మాధవరావు అన్నారు. మంగళవారం దోమకొండ సబ్ డివిజన్ పరిధిలో జరుగుతున్న పీఎంఐ మరమ్మతు పనులను క్వాలిటీ కంట్రోల్ ఎసి మాధవరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే ఖరీఫ్ సీజన్ లో పొలాలు నాట్లు ప్రారంభం కాకముందే సబ్ డివిజన్ పరిధిలోని మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. 33 కెవి ల మరమ్మతులు భాగంగా పోలు ఏది కూడా వంగి ఉండరాదు అన్నారు . ముఖ్యంగా పొలాలు నాట్లు మొదలు కాని సమయంలోనే మరమ్మతులు పూర్తి



చేయాలని క్వాలిటీ కంట్రోల్ ఆదేశించారు. ఏ 11 కెవి ఫీడర్ అయినా మూడు గంటల నుంచి మరమ్మతులు చేయరాదన్నారు. రాబోయే రుతుపవనాలకు ముందు జాగ్రత్తగా చెట్ల కొమ్మలు తొలగించాలని సూచించారు . విద్యుత్ వినియోగదారులకు నిరంతరంగా విద్యుత్ అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఎస్ ఇ తో కామారెడ్డి సూపరింటెంట్ ఇంజనీర్ రమేష్ బాబు, జనరల్ మేనేజర్ వెంకటకృష్ణ, ఏడీఈ కిరణ్ చైతన్య, ఏఈలు ప్రదీప్ కుమార్, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## డెంగ్యూతో 11ఏళ్ల బాలుడి మృతి





**ఎల్లారెడ్డి మే- 21 (ప్రజా జ్యోతి):** డెంగ్యూ బారినపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందిన సంఘటన కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో చోటు చేసుకుంది. ఎల్లారెడ్డి పట్టణానికి ప్యాలల కృష్ణ కుమారుడు మణిదీప్ (11) డెంగ్యూ వ్యాధి సోకి గత 20 రోజులుగా మృత్యువుతో పోరాడి మంగళవారం హైదరాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రిలో మృతి చెందినట్లు మణిదీప్ తల్లిదండ్రులు తెలిపారు. వివిధ ఆసుపత్రులలో వైద్యులు పరీక్షించి రక్త పరీక్షలు చేశారు. బాలుడికి డెంగ్యూ ఎటాక్అయిందని, పరిస్థితి విషమంగా ఉందని హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించగా దీంతో గత 20 రోజుల క్రితం తల్లిదండ్రులు నగరానికి తరలించారు. పరిస్థితి విషమించి మంగళవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మణిదీప్ 5వ తరగతి చదువుతున్నాడని,బాలుడి మృతితో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు.

# ఫోటో తీసిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నడా..?

**ప్రపంచ ఫోటోగ్రఫీ కెవిన్**
**ఈ ఫోటో తీసిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడంట ?**
**ఈ ఫోటో ను జాగ్రత్తగా చూడండి.**
**ఆ పాప చేతిలో ఆహారం..!**
**వెనకాల రాబందు వుంది..!**





**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 21 :** ప్రపంచ ఫోటోగ్రఫీ మేధావి అప్పట్లో కెవిన్ ఒక్కసారిగా ఆత్మహత్య చేసుకున్నాడు అంటే ప్రపంచమే నమ్మలేదు..?

కారణం ఏమిటి ఎందుకని ప్రశ్నగా మిగిలిపోయిన ఆ మేధావి తీసిన ఫోటో తనకే ప్రశ్నార్థకంగా మారింది..? అతను తీసిన ఫోటోని చూసిన అభిమాని అడిగిన ప్రశ్నకు తన ప్రాణం తీసుకున్నంత జవాబు చెప్పలేని పరిస్థితిలో ఉండిపోయాడట..? నిజమే అంటున్నారు అప్పటి మేధావులు..! ఫోటో నీ పరిశీలించి చూడగా.!

ఆ పాప అనుకుంటుంది, రాబందు వచ్చి ఆహారాన్ని ఎత్తుకుపోతుందని దాచుకొంటోంది. కానీ, పాపకు తెలియని విషయం ఏంటంటే, రాబందు చూసేది ఆహారం కోసం కాదు..? ఆ పాప కోసమే..! ఆ యొక్క దుర్భర స్థితిలో ఆ యొక్క దేశ ఆర్థిక పరిస్థితి బాగా లేక ఆర్థిక మాంద్యం పడిపోయి ప్రజలకు సరిగా తిండి లేక చావడానికి సిద్ధంగా ఉన్న బక్క చిక్కిన ప్రాణాలను ప్రపంచానికి తెలియజేయాలని ప్రపంచ మేధావి ఫోటోగ్రాఫర్ కెవిన్ అనే వ్యక్తి ఆ దేశానికి వెళ్లి ఆ యొక్క ఫోటో చిత్రాన్ని చిత్రీకరించాడు.ఇక విషయానికి వస్తే తిండి సరిపోక ఆకలితో అలమటించి ఆ పాప చనిపోతే తిందామని..? దేగ చూస్తున్నట్లు ఉంది.

**ఈ ఫోటో కెవిన్ అనే ఫోటో గ్రాఫర్ సూడాన్ లో..!**

1990 లో అక్కడి కరువు కాలంలో తిండి లేక ఎంతో మంది చనిపోయిన విషయాన్ని ప్రపంచానికి తెలియ జెయ్యాలని తన దేశమైన దక్షిణాఫ్రికా నుండి వెళ్ళి తీసిన ఫొటో ఈ ఫొటోకి గాను కెవిన్ కు చాలా గుర్తింపు వచ్చింది. సన్మానాలు చాలానే జరిగాయి ప్రపంచంలో కెవిన్ పేరు మారు మ్రోగిపోయింది. ఇంతవరకు సహజ సిద్ధమే..!

**ఆయనను అభినందిస్తూ..!**

ఎన్నో ఉత్తరాలు వచ్చాయి సన్మానాలు చేసుకోడానికి కూడా సమయం చాలక బిజీగా తిరుగుతున్న కెవిన్ కు ఒక సారి ఫోన్ వచ్చింది ఫోన్ ఎత్తగానే అవతలి వ్యక్తి ఆ పాప ఏమయ్యింది సార్, బ్రతికుందా చనిపోయిందా అని అడిగాడు. అప్పుడు కెవిన్ ఇలా అన్నాడు ఏమోసార్ ఫొటో తీసి వచ్చిన తరువాత తిరిగి వెళ్ళి చూసేంత సమయం నాకు లేదు, ఆ పాప ఏమయ్యిందో అని అన్నారు.

**అప్పుడు కెవిన్ తో ఫోన్లో మాట్లాడిన వ్యక్తి ఇలా..!**

అప్పుడు అవతలి వ్యక్తి ఇలా అన్నాడు ఆ రోజు అక్కడ వున్నవి రెండు రాబందులు, ఒకటి పాప చనిపోతే తినేద్దాం అని చూస్తుంటే ఇంకొకటి కెమేరా పట్టుకొని కూర్చుంది.! అని ఫోన్ పెట్టేసారు..! ఆ మాట ఆయన మీద ఎంత ప్రభావం చూపిందంటే,1993 లో ఆత్మహత్య చేసుకుని చనిపోయేంత...?

అప్పటికి ఆయన వయస్సు 33 సంవత్సరాలే. ఇక్కడ మనం గమనించాల్సిన విషయం ఏమిటంటే, సమాజంలో ఇప్పుడు కెవిన్ లాంటి వారు చాలా మంది వున్నారు. ప్రతీది ఫొటో తీయడం, అక్కడ మన అవసరం వున్నా సహాయం చేయకుండా కెవిన్ లాగా పదిమంది మెప్పు గురించి బ్రతికేవారే ఎక్కువ ఆరోజు అక్కడ కెవిన్ మరిచింది ఏంటంటే మానవత్వం.! ఈరోజుల్లో మనం మరుస్తుంది కూడా మానవత్వమే కాబట్టి మీలో వున్న కెవిన్ ని చంపండి. అని మేధావి వర్గం భావిస్తోంది.

## ప్రమాదం అంచుల్లో పంట చేన్లో విద్యుత్ స్తంభం

**మనిషికి తాకేలా విద్యుత్ తీగలు**
**ప్రాణం అరి చేతుల్లో పెట్టుకొని పంట వేసుకుంటూన్న రైతు**
**మండల ,జిల్లా విద్యుత్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని**
**రైతు ఆవేదన**

**కామారెడ్డి జిల్లా తాడ్వాయి మే 21 (ప్రజా జ్యోతి):** పంట చేన్లో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలో ఎంఢ్రియల్ కు పోయే పెద్ద లైను..చిట్యాల గ్రామ గుండ్రెడ్డి రంజిత్ రెడ్డి అనే రైతు నడి మధ్యలో చేనులో నుంచి లైన్ ఉన్నందున విద్యుత్ స్తంభము ఒంటి పొర తో ఒక్క గాలివానతో పడిపోవడానికి సిద్ధంగా ఉన్నందున ఆ రైతు భయాందోళనకు గురవుతున్నాడు. పంట వేసుకోవాలంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని పంట వేసుకోవాల్సి వస్తుందని ,ఎప్పుడు స్తంభం విరిగి పడిపోతుందో తెలియని పరిస్థితి. అలాగే తీగలు మనిషికి ఆనేలా కిందికి ఉన్నాయని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. గత రెండు సంవత్సరాలుగా విద్యుత్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. వచ్చేది వానకాలం కాబట్టి పంట వేయాలంటే చేతులు పైకెత్తితే విద్యుత్ తీగలు అనేలా ఉన్నాయని రైతు తెలిపారు. వర్షకాలం లో పంట చేన్లోకి పోవాలంటే పంట వేయాలంటే భయంగా ఉందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా జిల్లా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైను ను, విద్యుత్ స్తంభాన్ని సరిచేసి రైతు ల ప్రాణాలను కాపాడాలని కోరుకుంటున్నారు.





## పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 21:** జూన్ 3 నుండి 13 వరకు పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయని, పరీక్షలకు హాజరయ్యే 869 మంది విద్యార్థులు కోసం కామారెడ్డి, బాన్సువాడ మండల కేంద్రాలలో ఒక్కో కేంద్రంలో పరీక్షలు నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ మినహా అన్ని పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు జరుగుతాయని, ఆ పరీక్షలు మాత్రం ఉదయం 9. 30 నుండి 11 గంటల వరకు జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. జూన్ 3 న ఫస్ట్ లాంగ్వేజ్, 5న సెకండ్ లాంగ్వేజ్, 6న థర్డ్ లాంగ్వేజ్ ఇంగ్లిష్, 7న మాథ్స్ పరీక్షలు జరుగుతాయని ఆయన తెలిపారు. కాగా జూన్ 8 న ఫిజికల్ సైన్స్, 10 న బయాలజికల్ సైన్స్, 11 న సోషల్ స్టడీస్, 12 న సంస్కృత/అరబిక్ మొదటి పేపర్, 13 న సంస్కృత, అరబిక్ రెండవ పేపర్ పరీక్ష జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షలు సాఫీగా నిర్వహించుటకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు ఒక్క నిముషం ఆలస్యమైనా పరీక్ష హాలుకు అనుమతి లేదని, ఎలక్ట్రానిక్స్ గాడ్జెస్ కూడా అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ఆహ్వాన పత్రిక అందజేత



**కామారెడ్డి జిల్లా దోమకొండ , 21 మే ( ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని మంగళవారం దోమకొండ మండలం అంచనూర్ గౌడ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 25వ తేదీన అంచనూర్ గ్రామంలో జరిగే రేణుక ఎల్లమ్మ ఉత్సవాలకు రావాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుకు గౌడ సంఘం ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామస్వామి గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు నారా గౌడ్, మాజీ ఎంపీటీసీ బురాని స్వామి గౌడ్, సంఘం నాయకులు రవికుమార్ గౌడ్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి మే 21:** జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలం చిన్న కొడప్ గల్ గ్రామ శివారులోని జాతీయ రహదారి ప్రక్కన బారడి పోశమ్మ గుడి వెనకాల బోయిని కిష్టయ్య అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలి వద్దకు చేరుకున్నారు. అతని తలపై బలమైన గాయం ఉండడంతో మృతి పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హత్యనా..? లేదా ఇంకేమైనా జరిగిందా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా స్వయంభు లింగేశ్వర వార్షికోత్సవం





**నాగిరెడ్డిపేట్ మే 21(ప్రజా జ్యోతి):** మండలంలోని గోలిలింగాల గ్రామంలో మంజీర నది ఒడ్డున గల శ్రీ స్వయంభూ లింగేశ్వర ఆలయ ప్రథమ వార్షికోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సద్గురు మాధవనంద సరస్వతిస్వామి ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## నర్సరీల్లో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

**జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి చందర్ నాయక్**



**నాగిరెడ్డిపేట్ మే 21(ప్రజా జ్యోతి):** మండలోని ఆయా గ్రామాలలో నర్సరీలలో పెంచుతున్న మొక్కల సంరక్షణకు అవస రమైన చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి చందర్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని వదలపర్తి గ్రామంలో ఉపాధిహామీ పనులను పర్యవేక్షించారు.కూలీలను అడిగి సమస్యలను పనుల గురించి తెలుసుకున్నారు మాల్తుమ్మెద నర్సరీని, సందర్శించి పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్సులతో మరియు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నర్సరీలలో పెంచుతున్న అన్ని రకాల మొక్కలను సంరక్షించడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటే కార్యక్రమానికి సరిపడా సిద్ధం చే యాలని అన్ని నర్సరీల నిర్వాహకులకు,మండల స్థా యి అధికారులకు సూచించారు. గ్రామా పంచాయితీలలో అర్హులైనప్రతి ఒక్కరికి వంద రోజులు ఉపాధి పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శులకు మరియు ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలోఎంపీడీఓ పర్బన్న, ఏపీవో సాయిలు,ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీల్లో కూలీలా సంఖ్య పెంచాలి

## డీఆర్డీఓ చందర్ నాయక్ మొక్కల పంపిణీ కోసం ప్రణాళికలు రూపొందించాలి

ఎల్లారెడ్డి, మే 21(ప్రజా జ్యోతి) జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపడుతున్న పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని డీఆర్‌డీవో చందర్ నాయక్ పంచాయతీ కార్యదర్శులకు,ఈజీఎస్ టీఎస్ లు,ఐకెపీ సీసీలు సూచించారు. మంగళవారం ఎల్లారెడ్డి మండల ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు,ఈజీఎస్ టీఎస్ లు,ఐకెపీ సీసీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో కనీసం 300 మంది కూలీలు ఉపాధిహామీ పనులకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఈజీఎస్ పని ప్రదేశం నందు పని కొలతలను ముందస్తు మార్కింగ్ చేసి పని కల్పించాలని అలాగే ప్రతి కూలీకి రూ.300 కూలీ పడే విధంగా పనిచేయించాలని ఆదేశించారు. ఎండల తీవ్రత దృష్ట్యా పనిస్థలాల్లో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని సూచించారు. ఉపాధిహామీ పనులకు కూలీలు వచ్చేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి పనినీ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలేమైనా ఉంటే పరిష్కరించాలని చెప్పారు. వచ్చే జూన్ కు మొక్కల నాటేందుకు సన్నద్ధం కావాలని, గ్రామాల వారీగా అవసరమైన మొక్కలు రకాలతో ప్రణాళికను రూపొందించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎండల తీవ్రతకు నర్సరీల్లోని మొక్కలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి, ఏపీవో వినోద్, ఏపీఎం ప్రసన్న రాణి, ఆయా పంచాయతీల కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది లు తదితరులు పాల్గొన్నారు.





## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

### నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



**మే 21 బిచ్కుంద (ప్రజా జ్యోతి):** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ పాషా సెట్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాషా సెట్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ తన చివరి ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం అవిశ్రాంతంగా శ్రమించారన్నారు. అలాగే భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేశారని, నేటి భవిష్యత్ తరాల కోసం ముందుచూపుతో ఆలోచించి ఆనాడే ఐటీ రంగానికి పునాదులు వేసిన గొప్ప వ్యక్తి అని కోనియాడారు. అలాగే.. రాజీవ్ గాంధీ ఆలోచనల వలనే నేడు దేశం ఐటీ రంగంలో ముందుకు దూసుకెళ్తుందని పాషా సెట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధర్పల్లి గంగాధర్, ఎంపీటీసీ అవార్ సురేష్, సాయిని అశోక్, నౌషా నాయక్, పోతుల లింగురాం , మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## దేశంలో పేదరికాన్ని పారద్రోలింది రాజీవ్ గాంధీనే

### ఎల్లారెడ్డిలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**ఎల్లారెడ్డి మే- 21( ప్రజా జ్యోతి):** రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్, నాయకులు శంకర్ ,సజ్జద్, వెంకట్, అమృత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి సెల్ ఫోన్ అప్పగింత ఎస్సై చిందం గణేష్



**కామారెడ్డి జిల్లా దోమకొండ, 21 మే ( ప్రజా జ్యోతి) :** దోమకొండ మండల కేంద్రానికి చెందిన ఎర్ర నరేందర్ మొబైల్ ను రికవరీ చేసి మంగళవారం బాధితునికి అందజేసినట్లు ఎస్సై గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ: గత సంవత్సరం నాలుగు నవంబర్ 2024 నాడు మొబైల్ పోయినట్లు ఫిర్యాదు చేయగా ఈరోజు మొబైల్ ను రికవరీ చేసి బాధితునికి అందజేశామని ఎస్సై తెలిపారు.



## కరెంట్ మీటర్ ఉండగా మరో మీటర్ బిగింపు

### రామారెడ్డి విద్యుత్ శాఖ అధికారుల వైనం?

**కామారెడ్డి జిల్లా క్రైమ్ ప్రజా జ్యోతి మే 21:** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం రెడ్డిపేట గ్రామం లో గజ్జెలమ్మ తోట లో ఇంతకు ముందు ఇంటికి మీటర్ ఉండగా, అదనంగా స్థంభాల కోసం మళ్ళీ ఇంకో మీటర్ తీసుకోవాలని విద్యుత్ అధికారులు బాధితులకు తెలిపారు. బాధితులు వద్దు అన్నారు. అయినా కూడా వినకుండా మీటర్ పెట్టి ఇప్పుడేమో విద్యుత్ డిపార్ట్మెంట్ వాళ్ల వచ్చి మీరు 1200/- రూపాయలు డబ్బులు కట్టాలి కట్టకుంటే మీ పైన కేసు అవుతుంది. అని చెప్పి వెళ్లారు. ఇది వద్దు అన్న కానీ పెట్టడం జరిగింది. ఇప్పుడు ఏమో డబ్బులు కట్టుమనడం ఎంత వరకు కరెక్ట్ చెప్పండి. అని బాధితులు అధికారులపై నిలదీస్తున్నారు. దీనిపైన అధికారులు స్పందించి మాకు న్యాయం చేయగలరని వాళ్లంతా కోరుతున్నారు.

## ఉపాధి హామీ కూలీల డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా

**ఎల్లారెడ్డి మే 21 (ప్రజా జ్యోతి) :**పనిచేస్తున్న ఉపాధిహామీ కూలిన పెండింగ్ కూలి డబ్బులను వెంటనే చెల్లించాలని ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉపాధి హామీ కూలీల డబ్బులు చెల్లించడం లేదని తమ దృష్టికి తీసుకురావడంతో మంగళవారం ఎల్లారెడ్డి పోస్ట్ ఆఫీస్ అధికారులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు విడుదల చేసి కూలీల సమస్యలు పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించిన పోస్ట్ ఆఫీస్ అధికారులు త్వరలోనే బిపిఎంలతో సమావేశం నిర్వహించి డబ్బులు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు కురుమ సాయిబాబా తెలిపారు.



## వ్యవసాయ పొలాల వద్ద జరిగిన దొంగతనాలను పరిశీలించిన పోలీసులు

**కామారెడ్డి జిల్లా దోమకొండ, 21 మే (ప్రజాజ్యోతి):** దోమకొండ మండలంలోని ఆయా గ్రామాలల్లోని వ్యవసాయ పొలాల వద్ద జరిగిన చోరీ స్థలాలను ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం సిబ్బంది పరిశీలించారు. గొట్టిముకుల గ్రామ శివారులో ని ముదాం శివశంకర్ కు సంబంధించిన బోరు మోటర్ స్టార్టర్ ను, మోటర్ కు వెళ్లే కేబుల్ ను గుర్తుతెలియని వ్యక్తులు



చోరీ చేశారని, ముదాం పోశయ్య తండ్రి రామయ్య కు సంబంధించిన సింగిల్ ఫేస్ మోటార్ ను, పోలబోయిన గంగా గౌడ్ కు సంబంధించిన ఉల్లిగడ్డను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. వ్యవసాయ పొలాల వద్ద నుంచి స్టార్టర్ మోటార్లను దొంగతనం చేసిన వ్యక్తులను త్వరలోనే పట్టుకుంటామని ఈ సంధర్భముగా ఎస్ఐ చిందం గణేష్ తెలిపారు. వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**ల్లారెడ్డి, మే 21,(ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డి మున్సిపల్ లో ఫిట్టర్ గా పనిచేస్తున్న, మున్సిపల్ యూనియన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్యాలాల కృష్ణ కుమారుడు, మంగళవారం హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో డెంగ్యూ వ్యాధి సోకి చికిత్స పొందుతూ మృతి చెందగా, విషయం తెలుసుకున్న బిఎల్టియు (బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు కె.నగేష్ లు కిమ్స్ హాస్పిటల్ లో కృష్ణ ను కలుసుకుని మృతికి గల కారణాలు తెలుసుకుని, కృష్ణను ఓదార్చి 5000/- రూపాయల నగదు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆంజనేయులు తెలిపారు.